
# మహైశ్వర్యం

## మహేశ్వర్ గురించిన తలపులు



సాహితీవేదిక
రాజమహేంద్రవరం

# మహైశ్వర్యం

## మహేశ్వర్ గురించిన తలపులు



మహాకవి శ్రీశ్రీ మహేష్

చక్రాల వెంకట సుబ్బు మహేశ్వర్ (1956-2014) నెల్లూరులో 6-12-1956 న పుట్టారు. బాల్యం, విద్యాభ్యాసం ఇంటర్మీడియేటు దాకా నెల్లూరులోనే గడిచింది. మొదణ్ణుంచీ సైన్సు అంటే ప్రాణం కాబట్టి సహజంగానే ఇంజనీరింగ్ విద్య అభ్యసించారు. జె.ఎన్.టి.యు అనంతపురంలో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తిచేసుకున్నాక కొన్నాళ్ళు తన తల్లిదండ్రుల దగ్గర విజయవాడలో గడిపారు. అక్కడే ఆయనకు అజంతాలాంటి గొప్ప కవుల సాంగత్యం లభించింది. కొన్నాళ్ళు ఆంధ్రప్రభలో పనిచేసారు. కొన్నాళ్ళు పార్ట్ టైం లెక్చరర్‌గా కూడా పనిచేసారు. 1978 లో రాజమండ్రిలో ఆంధ్రా పేపర్ మిల్లులో సేఫ్టీ ఆఫీసరుగా చేరడం అతడి జీవితంలో గొప్ప మలుపు. ఆ తర్వాత రాజమండ్రి సాహిత్య జీవితాన్ని కూడా ఒక మలుపు తిప్పాడు. 1984 సెప్టెంబరులో శ్రీహరికోట వెళ్ళిపోయేదాకా, దాదాపు ఆరేళ్ళ పాటు అతడు రాజమండ్రిలో, కొత్త ఉత్సాహ ఉద్వేగాల్ని ప్రవహింపచేసాడు.

1984 లో షార్ సెంటర్ లో సేఫ్టీ ఆఫీసరుగా చేరిన మహేష్ దాదాపు ముప్పై ఏళ్ళ పాటు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి 14-3-2014 న ఆకస్మికంగా ఈ లోకాన్ని వదిలి వెళ్ళిపోయారు. కాని ఆ ముప్పైఏళ్ళ ఉద్యోగ జీవితాన్ని ఎంత సార్థకంగా గడిపేరో ఈ సంపుటిలోని సహచర ఉద్యోగుల జ్ఞాపకాలు చదివితే అర్థమవుతుంది. ఒక మనిషి తాను తన పుట్టిన ఊరినుంచి పొందిందంతా తిరిగి తన ఊరికి ఇవ్వాలని కోరుకున్నట్టు మహేష్ తనలోని సాహిత్యాన్ని, విజ్ఞానాన్ని, సంస్కృతిని తాను తిరుగాడిన ప్రతి ఒక్క ప్రదేశానికి తిరిగివ్వాలని తపించాడు.

అందుకే ఈ తలపుల బుట్టకి 'మహైశ్వర్యం' అని పేరుపెట్టాం. ఈ మాట శరభయ్యమాష్టారి నుంచి తీసుకున్నాం. మహేష్ తనకు పట్టిన మహైశ్వర్యం అన్నారాయన. ఈ సంకలనంలో ఒకరు అన్నట్లుగా when someone we love becomes a memory, the memory becomes a treasure.

With
Best Wishes
Sakuntala Devi
20/02/2022

# మహైశ్వర్యం

## మహేశ్వర్ గురించిన తలపులు

సంపాదకులు

శ్రీమతి చల్లా శకుంతల

వాడ్రేవు చినవీరభద్రుడు

కుప్పిలి పద్మ

వసీరా

వొమ్మి రమేష్ బాబు

సాహితీవేదిక, రాజమహేంద్రవరం

**MAHAISWARYAM**

A GREAT TREASURE

THE FOND MEMORIES OF CHAKRALA VENKATA SUBBU MAHESWAR

© Challa Sakuntala Devi

First Edition: December, 2022

Rs. 250/-

Design, type setting, layout:
Samantha Graphics, Hyderabad

For copies

CH. Sakuntala Devi
11C, Atria, Tata Aqila Heights,
JALAHALLI, Near HMT School, BANGALORE
Karnataka - 560 013.
Mobile : 9490143228

Printed by

Trinity Academy For Corporate Training Ltd.
1st Floor, No. 52, Survey No. 46/5, Kudlu Gate, Neaar BESCOM Office,
Next to EKaa Hotel, Hosur Main Road, Bengaluru - 560 068.

Published by

SAHITIVEDIKA, RAJAMAHENDRAVARAM

# నలుగురు కూచుని నవ్వే వేళల

**నలుగురు** కూచుని నవ్వేవేళల నా పేరొకతరి తలవండి అంటుంది పూర్ణమ్మ. అకాలంగా ఈ లోకాన్ని వదిలిపెట్టిన చిన్నారి. కాని తన తలపులు తనవాళ్ళకి శోకభరిత సమయాల్లో కాకుండా సంతోషభరితసమయాల్లోనే గుర్తు రావాలని కోరుకుంది. ఎందుకని? ఎందుకో, గురజాడ ఒక చోట తన డైరీలో రాసుకున్నాడు: 'మంచి వాళ్ళని తలచుకునే కొద్దీ మన ఆనందం అధికమవుతుంది' అని.

మా మహేష్ అట్లాంటి వాడు. ఇంకా జీవించవలసిన జీవితం ముందు ముందు ఉండగానే, సైన్సులోనూ, సాహిత్యంలోనూ కూడా సాధించవలసిన విజయాలెన్నో మిగిలి ఉండగానే మనల్ని విడిచి వెళ్ళిపోయాడు. కాని అతడు గుర్తొస్తే మనకు అతడెక్కడికీ వెళ్ళిపోయాడనిపించదు. ఇక్కడే, మన మధ్యనే ఉన్నాడనిపిస్తుంది. మన బృందంలోకి ఎవరో కొత్త మిత్రుణ్ణి తీసుకురావడానికి ఇప్పుడే ఇలా వెళ్ళాడు, ఇంతలోనే వచ్చేస్తాడనిపిస్తుంది.

నిజానికి శోకభరిత సమయాలు కూడా మహేష్‌ని తలచుకోగానే సంతోషభరిత సమయాలుగా మారిపోతాయి. సంతోషభరిత క్షణాల్లో అతడి ముచ్చట్లు మనల్ని మన సంతోషాన్ని ద్విగుణీకృతం చేస్తాయి. ఎక్కడో ఎవరికి వారం మన గూళ్ళల్లోనూ, గదుల్లోనూ ఒంటరిగా ఉన్నవాళ్ళం మనలందరినీ ఈ పూలదండలో అల్లిన దారం అతడే కదా!

చక్రాల వెంకట సుబ్బు మహేశ్వర్ (1956-2014) నెల్లూరులో 6-12-1956 న పుట్టారు. బాల్యం, విద్యాభ్యాసం ఇంటర్మీడియేటు దాకా నెల్లూరులోనే గడిచింది. మొదణ్ణుంచీ సైన్సు అంటే ప్రాణం కాబట్టి సహజంగానే ఇంజనీరింగ్ విద్య అభ్యసించారు. జె.ఎన్.టి.యు అనంతపురంలో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తిచేసుకున్నాక కొన్నాళ్ళు తన తల్లిదండ్రుల దగ్గర విజయవాడలో గడిపారు. అక్కడే ఆయనకు అజంతాలాంటి గొప్ప కవుల సాంగత్యం లభించింది. కొన్నాళ్ళు ఆంధ్రప్రభలో పనిచేసారు. కొన్నాళ్ళు పార్ట్ టైం లెక్చరర్‌గా కూడా పనిచేసారు. 1978 లో రాజమండ్రిలో ఆంధ్రా పేపర్ మిల్లులో సేఫ్టీ ఆఫీసరుగా చేరడం అతడి జీవితంలో గొప్ప మలుపు. ఆ తర్వాత రాజమండ్రి సాహిత్య జీవితాన్ని కూడా ఒక మలుపు తిప్పాడు. 1984

సెప్టెంబరులో శ్రీహరికోట వెళ్ళిపోయేదాకా, దాదాపు ఆరేళ్ళ పాటు అతడు సాహిత్యం, రంగస్థలం, సైన్సు, సంఘసేవ- ప్రతి ఒక్క రంగంలోనూ, రాజమండ్రిలో, కొత్త ఉత్సాహ ఉద్వేగాల్ని ప్రవహింపచేసాడు. సాహితీవేదిక, గురజాడ కళాసమితి, సమాచారం పత్రిక, ఆంధ్రకేసరి సైన్స్ క్లబ్, గౌతమీ గ్రంథాలయం మొదలైన సంస్థలతో ఆత్మీయంగా పెనవేసుకుపోయాడు. మధునాపంతుల, మల్లంపల్లి శరభయ్య, ఆర్.ఎస్.సుదర్శనం, గంధం సీతారామాంజనేయులు, వై.ఎస్.నరసింహారావు,టి.జె.రామనాథం,సుబ్రహ్మణ్యం వంటి కవులు, పాత్రికేయులు, సంఘసేవకులకు అతడు నిత్యావసరంగా మారిపోయాడు.

1984 లో షార్ సెంటర్ లో సేఫ్టీ ఆఫీసరుగా చేరిన మహేష్ దాదాపు ముప్పై ఏళ్ళ పాటు ఉద్యోగబాధ్యతలు నిర్వహించి 14-3-2014 న ఆకస్మికంగా ఈ లోకాన్ని వదిలి వెళ్ళిపోయారు. కాని ఆ ముప్పై ఏళ్ళ ఉద్యోగ జీవితాన్ని ఎంత సార్థకంగా గడిపేరో ఈ సంపుటిలోని సహచర ఉద్యోగుల జ్ఞాపకాలు చదివితే అర్థమవుతుంది. ఒక మనిషి తాను తన పుట్టిన ఊరినుంచి పొందిందంతా తిరిగి తన ఊరికి ఇవ్వాలని కోరుకున్నట్టు మహేష్ తనలోని సాహిత్యాన్నీ, విజ్ఞానాన్ని, సంస్కృతిని తాను తిరుగాడిన ప్రతి ఒక్క ప్రదేశానికి తిరిగివ్వాలని తపించాడు.

మహేష్ రాజమండ్రిలో ఉన్నప్పుడే సాహితీవేదిక సభ్యురాలు చల్లా శకుంతలని ప్రేమించి పెళ్ళిచేసుకున్నారు. శకుంతల కూడా కవి, న్యాయశాస్త్రంలో పట్టభద్రురాలు, కొన్నాళ్ళు లెక్చరర్‌గా కూడా పనిచేసారు. వాళ్ళకి ఇద్దరు పిల్లలు. పెద్దవాడు సందీపు మేస్ ఇంటర్నేషనల్, దుబాయిలో సీనియర్ కాస్ట్ కన్సల్టంట్ గానూ, రెండవ కుమారుడు సౌమిత్ర ఇస్రోలో సీనియర్ సైంటిఫిక్ మేనేజరుగానూ పనిచేస్తున్నారు.

మహేష్‌లో ఏదో అద్భుతమైన శక్తి ఉంది. ఒకసారి అతణ్ణి చూసినతర్వాత ఎవరూ ఆయన్ని పక్కన పెట్టలేరు. ఊహించగలమా? మహాకవి శ్రీశ్రీ అంతటివాడు రాజమండ్రి వస్తే, మరొకరైతే, కరచాలనం చేస్తారు, ఆటోగ్రాఫు తీసుకుంటారు, కలిసి ఒక ఫొటో తీసుకుంటారు, కాని తన రూముకి రమ్మని, తనతో పాటు ఒక రోజంతా తన రూములో గడపమని అడిగేవాళ్ళుంటారా? కాని మహేష్ అడిగాడు, అతడి అభ్యర్థనకి తలొగ్గడం తప్ప శ్రీశ్రీకి మరోదారి లేకపోయింది.

అందుకే ఈ తలపుల బుట్టకి 'మహైశ్వర్యం' అని పేరుపెట్టాం. ఈ మాట శరభయ్యమాష్టారి నుంచి తీసుకున్నాం. మహేష్ తనకు పట్టిన మహైశ్వర్యం అన్నారాయన. ఈ సంకలనంలో ఒకరు అన్నట్లుగా when someone we love becomes a memory, the memory becomes a treasure.

ఇన్నేళ్ళ తరువాత, అంటే 2022 డిసెంబరులో మళ్ళా ఆనాటి మిత్రులంతా కలుసుకోబోతున్న వేళ, సాహితీవేదిక, తన యువమిత్రుడి తలపులు నలుగురితో పంచుకోవాలని ఇదుగో, ఈ మహైశ్వర్యాన్ని గంపకెత్తింది. స్వీకరించండి.

గంగాధర శ్రీనివాస్

# కొనసాగుతున్న గురుపరంపర

**అందరికీ** నా నమస్కారములు !

ఈ విధంగా, గురువుగారితో నాకు ఉన్న పరిచయం, మీ అందరితో పంచుకోవడం నా పూర్వజన్మ సుకృతం. దైవకృప.

నా పేరు సంకురాత్రి గంగాధర శ్రీనివాస్. పసివేదల గ్రామంలో జన్మించిన నేను, శ్రీ ఆలపాటి బుల్లిగురవయ్య ఉన్నతపాఠశాలలో విద్య అభ్యసిస్తూ, నా విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయిని, గౌరవనీయులు, నా మార్గ దర్శిని అయిన విజయకుమారి మేడమ్‌గారు, ప్రయోగాలు చూపిస్తూ నేర్పిన విద్యతో, ఎన్నెన్నో వినూత్నమైన ఆవిష్కరణలు చేస్తూ, జిల్లాస్థాయి విజ్ఞానప్రదర్శనలలో పాల్గొని స్ఫూర్తి పొందేవాడిని.

ఇంటర్మీడియట్ విద్య కోసం, సమీపపట్టణం రాజమహేంద్రవరంలో చదువుతున్న (1982-83) కాలంలో VT EM High School లో, Rotaract club వారు నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్నాను. 20.02.83 నాడు ప్రకటించిన ఫలితాలలో, నాప్రదర్శనను, Best Exhibit (Seniors) గా నిర్ణయించడం, ఆ మర్నాడు రాజమండ్రి ప్రాంతీయ వార్తా పత్రిక 'సమాచారం' లో సృష్టికర్త - సంకురాత్రి గంగాధర శ్రీనివాస్ అని వ్యాసం రావడం జరిగినది.

ఈ సంఘటన నాలో చాలా క్రొత్త ఉత్సాహం నింపింది. ఆ తరువాత నేను ఇంజనీరింగ్ చదివి, ఒక లఘుపరిశ్రమ స్థాపించి, ఎన్నో ఉత్పత్తులు తయారు చేస్తూన్నా ఏదో తెలియని వెలితి నన్ను వెంటాడింది. నా దేశం కోసం ఏదో ఒక గట్టిపని చేయాలి అనే సంకల్పం రావడం, నా అదృష్టం. మన అందరికీ తెలుసు ఏ దేశ ఆర్థిక అభివృద్ధి అయినా, ఆ దేశ శాస్త్ర సాంకేతికరంగాల అభివృద్ధి మీద ఆధారపడి ఉంటుంది అని. అందుకని ఉన్నతపాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు సరైన పద్ధతిలో విజ్ఞానశాస్త్రాన్ని, ప్రాక్టికల్‌గా ప్రయోగాల రూపంలో, సైంటిఫిక్ మార్గంలో అందించాలనీ, చిన్నప్పుడు నేను పొందిన అనుభూతిని, మరెందరో పిల్లలు కూడా పొంది, మంచి స్ఫూర్తితో దేశాన్ని, ప్రపంచాన్ని ప్రగతిపథంలో ముందుకు తీసుకుని వెళతారని ఆలోచించి, 2009 నుంచి నిరంతరం నా జీవిత అనుభవాన్ని, విజ్ఞాన శాస్త్రాన్ని ఎంతో ప్రాక్టికల్‌గా పిల్లలకు అందిస్తున్నాను.

ఉపాధ్యాయులు,
సైన్స్ కార్యకర్త, పసివేదల

నేను చేసిన,చేస్తున్న నా ఈ చిరుప్రయత్నాన్ని మీరు కొంత వరకు నా పోర్టల్ www.scientificstudents.com ద్వారా తెలుసుకొనగలరు అని నా ఆశ.

ఈ పన్నెండు సంవత్సరాల  నా సుదీర్ఘమైన  సైన్స్‌సేవలకి మూలకారణం, ఆ రోజు రాజమండ్రి సైన్స్ ఫెయిర్‌లో నన్ను Best Exhibitor గా నిర్ణయించిన శ్రీ చక్రాల వెంకట సుబ్బ మహేశ్వర్ గారు. 1983 లో నాకు ఆయన ఎవరో తెలియదు.

అనుకోకుండా నేను పంపిన ఈమెయిల్‌కి మహేశ్వర్ గారు అదే రోజున  (24th September 2012)  ఫోన్ చేసి మాట్లాడారు,  ఆ సంభాషణలోనే నాకు తెలిసింది, 1983 లో నన్ను సైన్స్‌ఫెయిర్‌లో సెలెక్ట్ చేసింది  శ్రీ CVS మహేశ్వర్  గారు అని.  ఆ సంబాషణలో నాకు ఆయన చాలా మంచివిషయాలు తెలియచేశారు. మరీ  ముఖ్యంగా ఆంధ్రకేసరి సైన్స్‌క్లబ్, Rotaract క్లబ్ మెంబర్స్  శ్రీ డి శివరామకృష్ణ , శ్రీ బి సుబ్బారావ్,  శ్రీ చాగంటి శరత్‌బాబుగారు, సమాచారం పేపర్ సుబ్రమణ్యం గారి గురించి ప్రస్తావించారు.

నా సైంటిఫిక్ గురువు గారితో రెండుసార్లు ఫోన్‌లో మాట్లాడటము, రెండుసార్లు ప్రత్యక్షంగా కలిసే అదృష్టము, భగవంతుడు ఇచ్చినవరంగా భావిస్తున్నాను (20th Feb, 1983, 8th Dec, 2012). ఈ రెండు సార్లు  గురువుగారు మాట్లాడిన విధానం నాలో చాలా స్ఫూర్తిని నింపింది. ఆయన చేసిన judgement నాలో ఎంతో శక్తిని నింపి, లక్షల పిల్లలకు నా ద్వారా క్రియేటివ్, క్రిటికల్ థింకింగ్ పెరిగేలా గురుపరంపర కొనసాగించింది. మేము కలసిన రెండు వేదికలూ, విజ్ఞానప్రదర్శన వేదికలు కావటం చాలా విశేషం. మొదటిది నన్ను కనిపెట్టినది అయితే  రెండవది  నేను నా గురువు గారిని కనిపెట్టినది అని చెప్పటం చాలా గొప్ప విశేషంగా భావిస్తున్నాను. 8th Dec 2012 రోజున, గురువుగారి ప్రసంగం నేను వినే భాగ్యం దక్కింది. అదే రోజు నా గురువుగారు కూడా, నా ప్రదర్శన చూడడం జరిగినది. గురుశిష్యుల సంబంధం ఎంత గొప్పదో కదా!  నా గురువు గారు భౌతికంగా మన మధ్యలో లేకున్నా, ఆయన సతీమణి శ్రీమతి శకుంతల గారు, వారి ఇద్దరు కుమారులు ఎంతో సన్నిహితంగా, గురువు గారి శిష్యులు అందరితోనూ ఉంటూ గురువు గారు లేని లోటు భర్తీ చేస్తున్నారు. ఎంత  సంస్కారం !

నా గురుకుటుంబం అంతా నాకు దేవదేవుళ్ళు. వారి దీవెనలతో గురువుగారి ఆశయాలను, నా సైన్స్ సేవల ద్వారా మరెంతో ముందుకు తీసుకుని వెళతానని నా గురువుగారికి ప్రమాణం చేస్తున్నాను.

మేము కలసిన రెండు వేదికలూ, విజ్ఞానప్రదర్శన వేదికలు కావటం చాలా విశేషం. మొదటిది నన్ను కనిపెట్టినది అయితే  రెండవది  నేను నా గురువు గారిని కనిపెట్టినది అని చెప్పటం చాలా గొప్ప విశేషంగా భావిస్తున్నాను.


S.G.Srinivas
WWW.SCIENTIFICSTUDENTS.COM
Shri C.V.S. MAHESWAR
Chairman, Special Functions Organising Committee
Deputy General Manager Safety,SPROB & SPP
Satish Dhawan Space Center.
SRIHARIKOTA-524124.
MEET SIR After 30 years
First time
when I was Judged & Awarded
by Mahesh Sir
in a Science Fair
రాష్ట్రస్థాయి
వైజ్ఞానిక ప్రదర్శన - 2012
అనంతపురం
6-12-2012 నుండి 9-12-2012 వరకు